సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 07, ఏప్రిల్ 2025 పేజీలు - 8

## ఆర్థిక సహాయం అందజేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బండాది సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు గ్రామానికి చెందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 7116 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు కారింగుల రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు మడ్డి శ్రావణ్ గౌడ్, సంఘ సభ్యులు పరికెపల్లి సునీల్, గునిగంటి మనోహార్ మడ్డి, సందీప్, మన్నెం శ్రీకాంత్, రాము, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం







***నల్గొండ జిల్లా బ్యూరో***

నల్లగొండ పట్టణంలోని రామగిరిలోగల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరనాల మధ్య మధ్య సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి-చైతన్య దంపతులు పాల్గొని స్వామివారి కల్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు ఎండవేడికి గురికాకుండా ఆలయ నిర్వాహకులు ఆలయ ఆవరణంలో పెద్ద ఎత్తున చలువ పందిర్లు వేయించారు. స్వామివారి కల్యాణానికి వచ్చిన భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీటి ఏర్పాట్లను చేశారు. పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు.

నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, భవేష్ మిశ్రా దంపతులు జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న రామాలయం దేవాలయంలోని సీతారాముల వారికి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. బ్యాండ్, మేళాలతో జిల్లా కలెక్టర్ దంపతులు ఇలా త్రిపాఠి, ఐఏఎస్ అధికారి భవేష్ మిశ్రాలు తలపై పట్టు వస్త్రాలను ఉంచుకొని స్వామి, అమ్మవార్లకు సమర్పించారు.

# కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా అరెస్టు

**- ఐదుగురు నిందితులు అరెస్ట్ - దాదాపు 25 లక్షల విలువ గల 600 లీటర్ల స్పిరిట్, అక్రమంగా తయారు చేసిన 660 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం - జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్**





***నల్గొండ జిల్లా బ్యూరో***

అక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న ఐదుగురు నిందితులను జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ అరెస్టు చేశారు. ఆదివారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా మద్యం తయారు చేస్తున్న నిందితుల నుండి సుమారు 25 లక్షల విలువగల 600 లీటర్ల స్పిరిట్, అక్రమంగా తయారుచేసిన 660 లీటర్ల కల్తీ మద్యాన్ని సాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఏ-1 నిందితునిగా ఎర్రజల్ల రమేష్, చండూరు సాయినగర్‌కు చెందిన వ్యక్తిగా, ఏ-2గా చండూర్ గ్రామం భగత్ సింగ్ కాలనీకి చెందిన శ్రీనివాస్ గౌడ్ పరారీలో ఉన్నట్లు చెప్పారు. ఏ-3 చండూర్ భగత్ సింగ్ కాలనీకి చెందిన మహమ్మద్ జానీ భాష, ఏ-4 చండూరుకు చెందిన దోమలపల్లి యాదగిరి పరారీలో ఉండగా ఏ-5 కనగల్ మండలం జి అడవులుకి చెందిన బొమ్మరబోయిన భార్గవ్, ఏ-6 చండూరుకు చెందిన సాయం ఉపేందర్, ఏ-7 చండూరు మండలం కస్తాలకు చెందిన జాల వెంకటేష్‌లు కలిసి అక్రమ మద్యాన్ని తయారు చేస్తూ విక్రయించే వారని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఏఎస్పీ పి.మౌనిక, పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ సిఐ ఏ.రమేశ్ బాబు, ఎస్ఐలు మహేందర్, శివ ప్రసాద్‌లు నాంపల్లి సర్కిల్ సిఐ రాజు నాంపల్లి ఎస్.ఐ., ఎం.శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**- పందిరి నాగిరెడ్డి**

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలో ముకుందాపురం గ్రామం చెందిన రైతు ముసుకుల సైదిరెడ్డి శనివారం ఉదయం పదిగంటల సమయంలో కాలవ గట్టు దగ్గరలో ఉన్న తన వ్యవసాయ భూమి వద్ద స్టాటర్ను తీసుకొని రావటానికి పోగా అప్పటికే కరెంటు వేరు కలిపి ఉండటంతో విద్యుత్ షాకు గురి అయినారని చుట్టుపక్కల కారం చల్లి ఉన్నదని హత్య ప్రయత్నానికి పాల్పడ్డారని పోలీసులు నిందితుల్ని త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఇలాంటి అలజడి సృష్టిస్తున్నారని అలాంటి వారిని గ్రామం నుండి బహిష్కరిస్తామని గ్రామ పెద్దలు అందరం కలిసి మాట్లాడుకున్నామని అన్నారు. ఈ విషయంపై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలను కలిసి సమస్యను విన్నపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదామ్, నాగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వివిఎన్ఆర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

వివరాలు 8లో

# కార్మిక ఉద్యమ నాయకుడు రణదేవే వర్ధంతి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కార్మిక ఉద్యమ నాయకుడు రణదేవే 35వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాలలు శ్రద్ధాంజలి ఘటించారు. సిఐటియు నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ కోసం కార్మిక వర్గం ఏకం కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు కార్మిక ఉద్యమ నేత. కామ్రేడ్ బిటి రణదీవే దేశంలో కార్మికుల పట్ల కార్మిక హక్కుల కోసం వివిధ సమస్యలపై ఒక కార్మిక యూనియన్ సిఐటియు స్థాపించిన ఒక మహాఉద్యమ నేత అని అన్నారు. ఆ మహానేత స్ఫూర్తితో కార్మిక సమస్యలను పరిష్కరించుకోవడానికి అనేక పోరాటాలు చేసిన సంఘం సిఐటియు ఆ సంఘానికి నాయకత్వం వహించి సంఘాన్ని నిర్మించిన గొప్ప నాయకుడని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నక్క నరసింహ, మండల కమిటీ సభ్యులు ఊరు పక్క లింగయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు కొట్టం యాదయ్య, పంపు ముత్తమ్మ, గ్యారదుర్గమ్మ, ఏరుకొండ రాఘవేంద్ర, కృష్ణయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలల ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరణ



మోత్కూరు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి జరగాల్సిన డిగ్రీ సెమిస్టర్ గ్రూప్ (బి) పరీక్షలను బహిష్కరణ చేస్తున్నట్లు స్థానిక శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, యూనివర్సిటీ ప్రైవేట్ కళాశాల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిహెచ్ సత్యం గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు నేటి నుండి డిగ్రీ సెమిస్టర్లకు సంబంధించి ప్రాక్టికల్స్ జరగవలసి ఉన్నది కానీ, కళాశాలలకు రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్, విద్యార్థుల స్కాలర్ షిప్‌లు గత 3 సంవత్సరాలుగా రాకపోవడంతో యాజమాన్యాలు, విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు అప్పుల ఊబిలో కురుకుపోయి వడ్డీలు కట్టలేని పరిస్థితి లో ఉన్నారని వాపోయారు. గ్రూప్ (ఏ) ప్రాక్టికల్స్‌ను బహిష్కరించిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇది ఇలానే కొనసాగితే ఈనెల 11వ తేదీ నుంచి జరిగే థియరీ పరీక్షలను కూడా బహిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఫీజులు విడుదల చేయాలని కోరారు.

# సింగారం రామ్ పాదంలో ఘనంగా రాములోరి కళ్యాణం

### - రాములు వారి కళ్యాణానికి అధిక సంఖ్యలో హాజరై భక్తిని చాటుకున్న గ్రామస్తులు

### - అన్నప్రసాద దాతను సన్మానించిన కమిటీ సభ్యులు





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామం, మునుగోడు రెవెన్యూ శివారులో వెలసిన అతి పురాతన రామాలయం (రామ్ పాదం)లో ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాములోరి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణ వేడుకలో రాముడు, సీతలమ్మలకు గురుజ సునీల్, గురిజ నాగరాజు, కట్ట రాంరెడ్డి, కట్ట సుధీర్ రెడ్డి దంపతులు కళ్యాణ ఘట్టం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు తలంబ్రాలు, సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. సింగారం గ్రామం, మునుగోడు రెవెన్యూ శివారులో అతి పురాతన కాలంలో వెలసిన రామ్ పాదం ఆలయానికి ప్రతి యేటా చుట్టూ పక్క గ్రామాల ప్రజలు శ్రీరామనవమి వేడుకలకు భక్తులు స్వచ్ఛందంగా హాజరై తన భక్తిని చాటుకుంటారు. అనంతరం కళ్యాణ వేడుకలను వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణను గురిజ బిక్షం అంజమ్మ దంపతులు ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలును స్వీకరించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద దాతను మరియు కళ్యాణ వేడుకలను నిర్వహించిన దంపతులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగారం మాజీ సర్పంచ్‌లు ఉప్పునూతల రమేష్, జిల్లా వెంకటేశ్వర్లు,దేప జాన్ రెడ్డి, సోమగోని రమేష్, ఉప్పునూతల ఉపేందర్, నకిరికంటి చిన్న ముస్లి, ఉప్పునూతల చిన్న వెంకన్న, నకిరికంటి రాములు కారంగు అనిల్, కరింగు నర్సింహ, జేజాల మోహన్ రెడ్డి, జినుకుంట్ల నర్సింహ, ఉప్పునూతల వెంకన్న, జినుకుంట్ల సైదులు, నక్రికంటి సైదులు, పిట్టల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నతనం నుంచే యువకులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

### - వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘా రెడ్డి

### - నియోజవర్గ స్థాయి కబడ్డీ క్రీడాకారులకు మొగుదాల నర్సింహ గౌడ్ బహుమతుల ప్రదానం

### - కొంపల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : చిన్నతనం నుంచే యువకులు క్రీడల పట్ల యువతి యువకులు ఆసక్తిని పెంచుకోవాలనీ వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా మండలంలోని కొంపల్లిలో ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు కృతిక హాస్పిటల్, దిల్‌సుఖ్ నగర్ మేనేజింగ్ డైరెక్టర్ మొగుదాల నర్సింహ గౌడ్, మొదటి బహుమతి నాంపల్లి టీం సభ్యులకు రూ.20,000/- నగదుతో పాటు షీల్డ్, రెండో బహుమతి కొంపెల్లి టీం సభ్యులకు రూ.10,000/- నగదుతో పాటు షీల్డ్‌లను అందజేయడం అభినందనీయమన్నారు.అనంతరం కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం వేడుకలకు కొంపల్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించగా భక్తులు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి, ఆదిత్య ట్రాన్స్‌పోర్ట్ యజమాని వీరమల్ల సురేష్ గౌడ్, కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహణ సమన్వయం కర్త జాల నాగరాజు, ఆర్గనైజర్స్ క్రితిక హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మోగుదాల శంభుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూర రమేష్, వెంకన్న, జూకంటి శంకర్, సుర శ్రీశైలం, కిరణ్, వడ్డేపల్లి శంకర్, చుక్క శంకర్, స్వామి, మొగుదాల రాజు, శివ, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ మండల కేంద్రంలో జరిగే

# 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### - ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈ నెల 15వ తేదీన మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మోటకొండూరు మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల 3వ మహాసభ కొల్లూరి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మీసేవలో థంబ్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్‌లైన్‌లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్‌మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్‌లైన్ అప్‌డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బోలగాని సత్యనారాయణ, సలహాదారులుగా గాదెగాని మాణిక్యం, అధ్యక్షులుగా కొల్లూరి మల్లేష్, ఉపాధ్యక్షులు బోళ్ల శ్రీనివాస్, నల్ల రఘు, ప్రధాన కార్యదర్శి బీరకాయల మల్లేష్, సహాయ కార్యదర్శి బోట్ల జహంగీర్, గువ్వా వెంకన్న, కోశాధికారి పసుపుల నర్సింహాలతో పాటు 11మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : అడ్డగూడూరు మండలంలో సీతారాముల కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అడ్డగూడూరు, బొడ్డుగూడెం, చౌళ్ల రామారం, జానకిపురం గ్రామాలలో సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామ పెద్దలు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పెద్దలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేసారపు శ్రీనివాస్‌రెడ్డి, ఇటికాల చిరంజీవి, తోట విద్యాసాగర్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ననుబోతు సైదులు, కందాల బాల్‌రెడ్డి, సమ్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో ఆదివారం




శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా సీతా రాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణమహోత్స వంలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** స్థానిక గ్రీన్‌ఉడ్ పాఠశాల సమీపంలో రామ్‌నగర్ కాలనీ



వాసులు ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వాన్ని వైభవంగా జరిపించారు. కాగా సీతారాముల కళ్యాణమహోత్సవంలో భాగంగా భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌లు ప్రారంభించారు.కార్యక్రమంలో ముసుగుల పాపిరెడ్డి,కల్లు కృష్ణారెడ్డి, యరగాని గురవయ్య, శ్రీనివాసచారి, ఈశ్వర్‌రెడ్డి, రామారావు, శ్రీనివాస్,రంగారావు, రామాంజనేయులు, బ్రహ్మచారి,శివసాయి కృష్ణ, అరవింద్, రాజు, శ్రీనివాస్, ఉపేందర్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళీ ఆధ్వర్యంలో 60 వ వార్షికోత్సవ శ్రీరామనవమి వేడుకలలో ఆదివారం శ్రీసీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. పట్టణ పురవీధులలో స్వామి వారిని పల్లకిలో ఊరేగింపుగా ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలక్ష్మి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి స్వామివారి కళ్యాణం తిలకించారు.నాట్య భారతి ఆధ్వర్యంలో చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సభా ప్రాంగణం ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెలరవి, తూర్పాటి నరసింహా, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పిఏసిఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, పబ్బు రాజు, మాజీ జడ్‌పిటిసి చిలుకూరు ప్రభాకర్, మాజీ ఎంపిపి చిక్క నరసింహా, బత్తుల శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మోగుదాల రమేష్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వీ నరసింహా పాల్గొన్నారు.




**కనగల్ :** మండల వ్యాప్తంగా ఆదివారం సీతరాముల కళ్యాణం వైభవంగా



నిర్వహించారు. ధర్వేశిపురం, మారేపల్లిగౌరారం, పర్వతగిరి, పగిడిమర్రి, బోయినపల్లి, కనగల్, అమ్మగూడేం, బుడుమార్లపల్లి గ్రామాల్లో సీతరాముల కళ్యాణ తంతును ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో భక్తులు కళ్యాణంకు వడిబియ్యం, తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించి డప్పుచప్పుళ్ళ, వేదమంత్రో త్సవాల నడుమ కళ్యాణ తంతును భక్తులు కనులార వీక్షించారు. కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదాలు,పులిహోర, అన్నదాన వితరణ జరిపారు. ఆయా కార్యక్రమంలో గోలి జగాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, చీదేటి వెంకట్‌రెడ్డి, దేప కరుణకర్‌రెడ్డి సరిత, నర్సింగు కృష్ణయ్య సునిత, నకిరేకంటి సైదులు, నర్సింగు మురళీధర్ రాధిక, గోన శేఖర్‌రావు సులక్షణ దంపతులు, గోన రవీందర్‌రావు, శంకర్‌రావు, బీరేల్లి నాగరాజు, శ్రీనివాసరావు, యాదగిరిరావు, లింగపల్లి లింగయ్య, రాయల శేఖర్, నల్లబోతు శ్రీనివాస్, బిచ్చాల శ్రీనివాస్, నర్సింగు లక్ష్మయ్యగౌడ్, శ్రీహరి సువర్ణ దంపతులు, ఎర్రమాద వెంకట్‌రెడ్డి,ఇడుకుళ్ళ రవీందర్, కృష్ణవేణి కృష్ణారెడ్డి,చెనగాని యాదగిరి, వివిధ గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

**బీబీనగర్ :** శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని పలు దేవాలయాల్లో స్వామి క ళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపించారు. మండలకేంద్రంలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అట్టహాసంగా జరిగింది. అదేవిధంగా వేణుగోపాల స్వామి ఆలయంలో వేదపండితులు ఆంజనేయులు శర్మ ఆధ్వర్యంలో స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వద్ద పివీ శ్యామ్ సుందర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని రాఘవాపురం గ్రామంలో శ్రీ రాములవారి కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోళి పింగల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి, ఆర్యవైశ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లగారి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్,పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్, సదానంద్‌చారి, మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్,బెండె ప్రవీన్, సామల వేణు, టంటం రఘు, నరేష్, లింగేష్, నాయకులు మంగ అశోక్,నారగోని మహేష్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, పొట్ట నవీన్,శ్రీధర్,పృద్వీ,సోమ ముత్యాలు, గోపాలు, విరేశం, బండల ప్రసాద్, పంజాల లాలయ్య గౌడ్, ఉప్పలాంచి శ్రీకాంత్, వెంకటేష్, మంచాల నరహరి, పెట్ట శరత్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** స్థానిక సీతారామచంద్రస్వామి,ఆభయాంజ నేయ స్వామి



దేవాలయాలతో పాటు పట్టణ పరిధిలోని గోవిందాపురంలో శ్రీఆభయాంజ నేయస్వామి దేవాలయంలో, పలు వార్డుల్లో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నరగిరినాథుని రంగభట్టాచార్యుల వేద మంత్రాలతో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వ హించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరిం చారు. కార్యక్ర మంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, చిట్యాల అమర్ నాథ్‌రెడ్డి, కోలపాటి వెంకటేశ్వర్లు,పిచ్చయ్య,పల్నాటి అంజిరెడ్డి, కోలపాటి రంగ య్య, గిన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకటరెడ్డి, కోల వెంకట్ నారాయణ,డిబిఆర్ శ్రీనివాస్, వీరబాబు, నాగేశ్వరరావు, రామ్మూర్తి, రమేష్, రాములు, భక్తులు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల మండలంలో చిన్న కాపర్తి, నేరడ, తాళ్ల వెల్లంల, చిట్యాలలో



శ్రీరామనవమి వేడుకలను ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం భక్తులు, ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తాళ్ల వెల్లంల, చిట్యాల లో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, పుష్ప దంపతులు హాజరై స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ శ్రీరామనవమి ఎంతో విశిష్టత ఉన్నదని ఆయన కొనియాడారు. శ్రీరాముడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, కనకదుర్గమ్మ గుడి చైర్మన్ మారగోని వెంకటేశ్వర్లు, రంగ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, బెల్లి సత్తయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తెరటిపల్లి హనుమంతు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** కోదాడ నియోజకవర్గం వాడవాడలో వైభవంగా సీతారాముల కల్యాణ







మహొూత్సవాన్ని ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర గ్రామంలో కళ్యాణోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించారు. కోదాడ చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఖమ్మం జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. అదేవిధంగా కోదాడ పట్టణంలో కోదండ రామాలయం, రంగన్ గుడి తోపాటు ప్రతి వార్డుల్లో రెండు మూడు చోట్ల ఏర్పాటు చేసింది సీతారాముల కల్యాణ వేదికల వద్ద కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహొూత్సవం నిర్వహిం చిన అన్ని చోట్ల భక్తులకు అన్నదానాలు నిర్వహించారు. కాపుగల్లో జరిగిన ఉత్సవం లో మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావు పాల్గొని తలంబ్రాలు అందజేసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవితోపాటు పలువురు నాయకులు, గ్రామస్తులు, ప్రముఖులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కళ్యాణోత్సవాలను తిలకించారు.

సూర్య



# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ పార్టీ కార్యాలయం ముందు బిజెపి జెండా పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ గారు ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ మాట్లాడుతూ కేవలం ఇద్దరు ఎంపీలతో ప్రస్థానం ప్రారంభించినటువంటి బిజెపి పార్టీ వరుసగా మూడుసార్లు సంపూర్ణ అధికారంలోకి వచ్చి 300 లోక్సభ స్థానాలతో అధికారులు కొనసాగుతుంది అంతేకాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ అయినటువంటి బిజెపిలో నేను ఒక సభ్యుడుగా ఉండడం నాకు గర్వ కారణం దాంతోపాటు దేశంలోని 18 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతుంది ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంత దేశంగా భారతదేశ ఎదిగింది దీనికి కార్యకర్తల యొక్క త్యాగం సహకారం ఉంది దానివల్లనే ఈరోజు ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బిజెపి అవతరించింది అభివృద్ధిలో ఇలాగే ముందుకు సాగుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఇంకో 20 ఏళ్లు కూడా దేశంలో బిజెపి అధికారంలో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ రంగసత్యం, బిజెపి ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజి నరేష్ కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడుగు రాజిరెడ్డి బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బుచ్చి బాబు, సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

**చండూరు :** మున్సిపల్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ



దినోత్సవాన్ని పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్ సెంటర్‌లో పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ పార్టీ జెండా ఆవిష్కరించారు. బూత్ పరిధిలో బూత్ కమిటీల అధ్యక్షులు పార్టీ జెండాలను ఎగురవేశారు. నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ జీ ఆశయసాధన కోసం వాజపేయ్ అద్వానీల స్ఫూర్తితో మోదీ జీ నాయకత్వంలో పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా బిజెపి పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సబ్బండ వర్ణాల ప్రజలు మోసపోయారని, హామీలు నెరవేర్చని ఈ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి అందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రతి కార్యకర్త భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు అనుసరిస్తూ, పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, మంచుకొండ రామ్మూర్తి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సోమ నరసింహ, కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, సోమ శంకర్, పేర్ల గణేష్, ఇరిగి ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, భూతరాజు స్వామి, దోటి శివ, గండు శ్రీకాంత్, చెనగాని శేఖర్, పల్లెగోని చంద్రమౌళి, బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం, రవీందర్, బోయపల్లి కిరణ్, చెరిపల్లి కృష్ణ, పున్న అరుణోదయ, రామిశెట్టి, నరసింహ, మర్రి నరేష్, శ్రీను, రాజశేఖర్, వినోద్ పాల్గొన్నారు.



**కనగల్ :** బిజెపి 45వ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిచారు. భాజపా నాయకులు భారతీయ జనతా పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తెలంగాణలో రానున్నకాలంలో అధికారం చెపట్టడం ఖాయమన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి బాజపా కట్టుపడి ఉందన్నారు. దేశంలో యువత బాజపాకు మద్దతు ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో మాలే వెంకట్‌రెడ్డి, తిరందాసు కనకయ్య, సుధకార్‌రెడ్డి, నీలకంఠం వెంకన్న, శేఖర్, పంతగి సైదులు, బైరగోని అశోక్, బద్రమ్మ, దేవేందర్, సుధాకర్‌రెడ్డి, పాలకూరి సరిత తదితరులు పాల్గోన్నారు.

**మోత్కూర్ :** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించు



కొని బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ అధ్యక్షురాలు చాడ మంజుల పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జనసంగు నుండి 1980లో ఏప్రిల్ 6న మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయీ, ఎల్కే అద్వానీ నాయకత్వం లో ఏర్పాటు జరిగినదని, తర్వాత 1982లో రెండు ఎంపీ సీట్లతో గెలిచి ఈరోజు భారతదేశంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించి 15 రాష్ట్రాల్లో, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత బిజెపి పార్టీ నని, ప్రపంచంలో అతిపెద్ద సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. అవినీతి, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా దేశం కోసం, ధర్మం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ బిజెపిఅన్నారు. ప్రపంచ దేశంలో భారతదేశ ప్రతిష్టను తెలియపరుస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో బిజెపి పార్టీ రోజురోజుకు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య, పట్టణ నాయకులు చేకూరి మల్లేశం, కందుకూరి ప్రకాష్, కౌన్సిల్ సభ్యుడు ఎడ్ల రామ్, ముత్తినేని తిరుమలేష్, సజ్జనం మనోహర్, జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, వనం అంజయ్య, టంగుటూరి వెంకన్న, మహిళా నాయకురాలు విజయలక్ష్మి, రమణ, సోమేశ్వరి, మధు పాల్గొన్నారు.

**చింతపల్లి :** బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చింతపల్లి మండల





వ్యాప్తంగా భాజాపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలో భాజపా అధ్యక్షుడు నాగేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మోడీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ప్రతి గ్రామంలో బూత్ వైజ్‌గా జెండా ఆవిష్కరణ చేశారు. చిన మోని రాములు, శివర్ల రమేష్, రామకృష్ణ శ్రీనివాస్ రెడ్డి, మండల బాజాప నాయకులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. పీకే మల్లేపల్లిలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గోపిడి అనిల్ రెడ్డి, భాజపా నాయకులు తదితరులు ఉన్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. గోడకొండ్ల, మాల్ వీటి నగర్‌లో బిజెపి నాయకులు భాజాపా జెండా ఆవిష్కరణ చేశారు.

**నేరేడుచర్ల :** రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆమె బిజెపి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో బిజెపి



అధికారంలోకి రావడంతోనే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని అన్నారు. ప్రధాని మోడీ మూడు పర్యాయలుగా అవినీతి లేకుండా దేశంలో పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ, గరిడేపల్లి, పాలకవీడు మండలాల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, నరినాయక్, సత్య నారాయణరెడ్డి, విజయ్, రమేష్, వెంకటేశ్వర్లు, అశోక్, పోకల వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, జెనిగల శ్రీను,మెట్టు మధు, సోమయ్య, నరేందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగయ్య, శంకర్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, నాగయ్య, సైదులు, రాజు పాల్గొన్నారు.

**చింతలపాలెం :** భారతదేశం అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందాలంటే బిజెపి



ప్రభుత్వంతోనే సాధ్యమని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దొండపాడు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్ ఆధ్వర్యంలో జరిగిన బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం బిజెపికే ఉందన్నారు. నియోజకవర్గంలో గుర్రంపోడు భూ పోరాటంలో 38 రోజుల జైలు జీవితం గడిపానని,పోలీస్‌లు థర్డ్ డిగ్రీ ఉపయోగించిన ఏ ఒక్క కార్యకర్త పార్టీ మారలేదని,బిజెపి కార్యకర్తల త్యాగం మరువలేనిదన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి తీసుకవస్తే రాష్ట్ర అభివృద్ధికి మరింత తోడ్పాటు అందుతుందన్నారు. కార్యక్రమంలో చిలకల యర్రారెడ్డి, పొల్ల వెంకటేశ్వరరావు, మధిర రంగారెడ్డి,మస్తాన్‌రెడ్డి, కొమ్ము రమేష్, సాల గోపి,వేముల శ్రీను,తమ్మిశెట్టి ప్రదీప్, ఉప్పతల మధు,తుపాకుల సాయి,బండారు చిన్న సాయి పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి అవిర్భావ దినోత్సవం

**చౌటుప్పల్ :** మున్సిపాలిటి పరిధిలోని 30,31,34 బూత్‌లలో భారతీయ జనతా




పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బూత్ అధ్యక్షులు గోశిక ధనుంజయ,చింతికింది సంపత్,గోశిక భావన బుషి ఆధ్వర్యంలో బిజెపి పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి,పోలోజు శ్రీధర్‌బాబు,ముత్యాల భూపాల్‌రెడ్డి, ఉడుగు వెంకటేశం,కడారి ఐలయ్య, కట్ట కృష్ణ, తడక సురేఖ,నీరజ పాల్గొన్నారు.

**మసీద్‌గూడెంలో..** మండల పరిధిలోని మసీద్‌గూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీదర్, వాకిటి శివారెడ్డి, నిమ్మల వెంకటరమణారెడ్డి, తేలుకుంట్ల శ్రీకాంత్, మేకల మల్లారెడ్డి, కాటేపల్లి కిష్టయ్యగౌడ్, దేవరకొండ రమేష్‌చారి, వాకిటి పద్మారెడ్డి, పోలోజు తిరుమలచారి, వాకిటి రమణారెడ్డి, వాకిటి కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

**చిట్యాల :** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాస శ్రీనివాస్ చికిలంమెట్ల అశోక్, కన్నెబోయన మహాలింగం యాదవ్, పల్లె వెంకన్న, గంజి గోవర్ధన్, జయరాపు రామకృష్ణ, మల్లేష్, కందాటి చంద్ర రెడ్డి, దామరోజు నాగరాజు, పాల కూరి వెంకటేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలో బీజేపీ జెండా ఆవిష్కరణ చేసిన బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఈ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ నాయకులు మాస శ్రీనివాస్, చికిలం మెట్ల అశోక్, కన్నెబోయన మహాలింగం యాదవ్ పల్లె వెంకన్న గంజి గోవర్ధన్ జయరాపు రామకృష్ణ ఈడుదల మల్లేష్ కందటి చంద్ర రెడ్డి దామరోజు నాగరాజు పాలకూరి వెంకటేష్ సుమన్ పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం



మునగాల, మేజర్‌న్యూస్ : శ్రీరామ నవమి సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని శ్రీ రామచంద్ర దేవాలయంలో ఆదివారం సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. సీతారామ కళ్యాణం మహోత్సవంలో స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ దంపతులు, శ్రీరామ కృష్ణ నిహాల్ నాగ సంతోషి దంపతులు పీటల మీద కూర్చొని సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం తొగటి వేలాద్రి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సీతా రాముల వారి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**వలిగొండ :** మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అర్చకులు కృష్ణమూర్తి శాస్త్రి వేద మంత్రాలు మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముద్దాసాని లక్ష్మారెడ్డి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగ రోజున శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ప్రజలు అంత సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సంతో షంగా ఉండాలని సీతారామచంద్రస్వామిని కోరుకున్నారు గ్రామ ప్రజలు అందరూ కళ్యాణంలో పాల్గొని సీతారామచంద్ర స్వామి వారికి తలంబ్రాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అదేవిధంగా అన్నదానం దాత పులిపుల్పుల రాములు గౌడ్ అరుణ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో శ్రీసీతారామ చంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని రామచంద్రారెడ్డి ముద్దసాని రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని నవీన్ రెడ్డి, ముద్దసాని రఘుపతి రెడ్డి, పబ్బు ఎల్లయ్య, యాస్ అంజిరెడ్డి, ముద్దసాని సాగర్ రెడ్డి, మొగిలిపాక గోపాల్, మొగిలిపాక పాపయ్య, నరసయ్య సిద్దయ్య, చారి, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



**నేరడుగొమ్ము :** నేరడుగొమ్ము మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నాయిని విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని విజయ్ (రాజు) రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ప్రజలందరు ఆయు రారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. అందరు కూడ భక్తి భావంతొ ఉండాలని అన్నారు. భక్తి తోనే మనిషికి విముక్తని చెప్పారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఇతరులకు అన్నం పెట్టడం అంటే అది మనకు దేవుడు ఇచ్చిన సువర్ణ అవకాశాంగా భావిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు.సేవ చేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీరాముని దయతో ముున్ముందు ఇలాంటి సేవ కార్యక్రమాలు జరపాలని ప్రజలు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ, నాయిని రాంరెడ్డి, నాయిని విజయ్ (రాజు)రెడ్డి, నాయిని ధర్మ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ గిరి యాదయ్య గౌడ్, పల్స శంకరయ్య గౌడ్, కొత్ర యాదయ్య, జెల్ల వెంకన్న, గిరి ప్రభాకర్, పులికంటి సుధాకర్, ముక్కమల్ల శ్రీను, రామస్వామి, అన్నెపురెడ్డి వెంకటయ్య, రవి, పల్స శ్రీను,బాల్ రాం, వెంకటయ్య, భాస్కర్, వేణు, శ్రీను, ఆంజనేయులు, వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండల పరిధిలోని మిర్యాల



గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి కళ్యాణానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఎదురుకోలు ఉత్సవం నిర్వహించిన అనంతరం ధ్వజారోహణ కార్యక్రమంలో భాగంగా గరుడ ముద్దను ఎగరవేశారు. గరుడ ముద్దను అందుకొని ఎవరైతే దానిని సేవిస్తారో వారికి సంతాన ప్రాప్తి, అష్టైశ్వర్యాలు,అత్యంత శుభం కలుగుతుందని ఇక్కడి భక్తుల దృఢనమ్మకం. స్వామివారి కళ్యాణాన్ని ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతోపాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు..**

మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంతో పాటు మండల పరిధిలోని వెంకేపల్లి లోనీ శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి, యడవెల్లి, తాళ్ల సింగారంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి,బికుమళ్ల లోని రామాలయంలో, దిర్శనపల్లి పెదనెమిల, మాచనపల్లి, అలుగునూర్ గ్రామాలలోని ఆలయాలలో శ్రీరామ కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఎర్రపహాడ్ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో దేశ్ముఖ్ జెన్నారెడ్డి శ్యామసుందర్ రెడ్డి విజితా దేవి, జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి స్నేహ రెడ్డి, విష్ణు రెడ్డిల ఆధ్వర్యంలో శ్రీరామ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీరామ కళ్యాణాన్ని ఆయా గ్రామాలలోని భక్తులు కనులారా వీక్షించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాల నాయకులు, భక్తప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామంలో రామాలయం గుడిలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల దివ్య కళ్యాణం మహోత్సవం ఆలయ ప్రధాన అర్చకుడు చంద్రశేఖర్ శర్మ, ఆధ్వర్యంలో అంగరంగభవంగా నిర్వహించారు. శ్రీరాముని ఆశీస్సులు కరుణ కటాక్షలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కళ్యాణ మహోత్సవంలో పాల్గొని సీతారాములకు తలంబ్రాలు అర్పించుకున్నారు. తీర్థ ప్రసాదాలను సేకరించి. అనంతరం పోలే లాలయ్య, సువర్ణ దంపతులు, కుమారుడు సుమంత్, కూతురు రూప, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్. బైర్ పవన్ ముదిరాజ్ మెమోరియల్ కబడ్డీ పోటీలుగా నిర్వహించారు. కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులకు సహకరించిన దాతలు. ప్రథమ బహుమతి బుసిరెడ్డి పాండురంగారెడ్డి రూ. 15,0016, ద్వితీయ బహుమతి బొమ్మ యాదయ్య – పుష్పమ్మ రూ.10,016, తృతీయ బహుమతి ఎన్ ఎస్ పి ం అమ్ముకుట్టి డీజే సౌండ్స్ రూ. 5016, నాల్గవ బహుమతి ఎస్.ఆర్ కింగ్ డిజె సౌండ్స్ రూ.3016 నిర్ణయించారు.

**చింతపల్లి :** అనంత విశ్వంలో సుమధుర నామం శ్రీరామ నామమని బిఆర్ఎస్




పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పేర్కొన్నారు. చింతపల్లి మండలము గొడకోండ్ల గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం చూసి తరించిన వారి జన్మ సార్ధకం అవుతుందన్నారు. సీతారాముల అనుగ్రహంతో సర్వదోషాలు తొలగిపోతాయని అన్నారు. సీతారాముల జీవితం ఆదర్శప్రాయమైందని అన్నారు. నిజాయితీ, సన్మార్గానికి నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. శ్రీరామచంద్రుడి జన్మదినమైన చైత్రశుద్ధ నవమి హిందువులకు అత్యంత విశేషమైన పండుగ. ప్రతి ఇంట్లో ఈ వేడుకను జరుపుకుంటారని అన్నారు. శ్రీరామచంద్రస్వామి మధ్యాహ్నం అభిజిత్ ముహూర్తంలో జన్మించాడు. సత్యమార్గాన్ని అనుసరిస్తూ తండ్రి ఆదేశాన్ని పాటించిన రాముడు ఎన్నో కష్టాలు పడ్డాడు. పద్నాలుగేండ్ల పాటు అడవుల్లో ఉన్న తర్వాత అయోధ్య చేరుకున్నాడు. అప్పుడు జరిగిన శ్రీరామ పట్టాభిషేకం చైత్ర శుద్ధ నవమి నాడే జరిగిందని భక్తులు భావిస్తారు. శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఇదే రోజే కావడం విశేషం. అందుకే శ్రీరామ నవమి నాడు ఎంతో వైభవంగా సీతారాముల కళ్యాణం జరుపుతారు. భక్తులకు పానకం, వడపప్పు పంచి పెడతారని అన్నారు. శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు అందరి కుటుంబాలపై ఉండాలని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండూరి శ్రీదేవి శ్రీనివాస్, మల్లోజు జగన్, బాదపల్లి నిరంజన్ గౌడ్, నరసింహ, పోచయ్య, పోలేపల్లి నరేష్, మాజీ ఉపనగర్ సర్పంచ్ కట్యూరి నారాయణ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలోని రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం వేద పండితులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ ప్రజలు సంతోషంగా ఉండి పంటలు బాగా పండి ఆనందంగా ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి రోజున మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సీతారామచంద్రస్వామి కళ్యాణం నిర్వహిస్తామని అంతేకాకుండా మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకిస్తారని అన్నారు అనంతరం కళ్యాణం లో పాల్గొన్న భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుంభం విద్యాసాగర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య నాయకులు కుంభం వెంకట్ పాపిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ బత్తిని లింగయ్య గౌడ్ గరిసే రవి బత్తిని సహదేవ్ గౌడ్ పబ్బు ఉపేందర్ బోస్ కాసుల వెంకన్న గౌడ్ బత్తిని సత్యనారాయణ గౌడ్ బోళ్ల శ్రీనివాస్ పబ్బు సురేందర్ గౌడ్ ఐటిపాముల రవీంద్ర గంగాపురం సతీష్ కొండూరు భాస్కర్ గౌడ్ బచ్చు శ్రీనివాస్ మార్కెట్ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య బత్తిని నాగేష్ గౌడ్ చిలుగురి సత్తిరెడ్డి ఐటిపాముల ప్రభాకర్ మైసొల్ల లక్ష్మీనరసు బుంగమట్ల కిష్టయ్య మైసోల్ల రామనర్సు రాపోలు శ్రీనివాస్ మైసొల్ల ప్రవీణ్ శివ గంగదారి దయాకర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు



సూర్య
www.suryaa.com



# సన్న బియ్యం పంపిణీ



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయితీలో డీలర్ నోముల నాగమ్మ వెంకటయ్య రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపు మేరకు ముఖ్య అతిథులుగా శ్రీశైలం యాదవ్,కొండల్ రెడ్డి, వెంకటయ్య యాదవ్, సురేందర్ రెడ్డిలు పాల్గొని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ఈ బృహత్తర కార్యక్రమం పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపుతుందని తెలిపారు.రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రం లో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.ఈ పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.ఇది పేదల ప్రభుత్వం అని పేదలకు ప్రతి పథకం అందే విధంగా చూస్తామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా ఉండాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి ఈ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అంటేనే సంక్షేమ పథకాలకు పుట్టినిల్లని,పేదలకు కన్నతల్లి లాంటిదని అన్నారు. ఇంకా మున్ముందు ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రారంభిస్తుం దని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, ఇప్ప బస్వ రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటయ్య యాదవ్, కొప్పుల సురేందర్ రెడ్డి, కోనేటి రాము, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలం అంజనేయులు,ఇప్ప లక్ష్మా రెడ్డి, కుంభం రామకృష్ణ, మాజీ కో- ఆప్షన్ మెంబర్ పాష, నాగటి హరీష్, పంబల వెంకటేష్, కుంభం నిరంజన్, ముత్యం, చెన్నయ్య, కొండ్ర సుజిత్, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** పేద ప్రజలకు నాణ్యమైన ఆహార భద్రత కల్పించడానికి ప్రజా



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమాన్ని ఆది వారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం కొరటికల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి ప్రారంభించి పంపిణి చేశారు. అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందుల అంజయ్య, బొల్లం యాదగిరి, ఎల్లంకి రమేష్, అయిత రాజు పెద్దులు, పాలంచి సైదులు, ఎర్రోళ్ల శ్రీశైలం, డీలర్ పసునూరు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట్రాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో భాగంగా ఆదివారం మండలంలోని పడమటిసోమారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అల్వా రామకృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొమ్మగోని బస్వయ్య గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాస్‌రావు,మాజీ ఉప సర్పంచ్ దాసరి బస్వయ్య ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తంతరపల్లి ప్రదీప్ గౌడ్, ఆలేటి రాంకొండల్, కుంభం సుభాష్ గౌడ్, అల్వా బలవంతరెడ్డి,అందు అంజయ్య, ఎర్రబోతు నర్సింగరావు, వాకిటి యాదిరెడ్డి, బద్దం అంజయ్య, నడికుడి మలేష్, సందిగారి రవిశేఖర్, బలరాం, నడికుడి వెంకటేష్, బద్దం ఈశ్వర్, బొమ్మగోని రాములు, ఆవుల సదానంద్, కొమ్మగోని భాస్కర్ గౌడ్, విజయ్ గౌడ్, గండు రావు, లబ్దిదారులు పాల్గొన్నారు.



**భువనగిరి :** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి సన్న బియ్యం కార్యక్రమంను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రతి పేదవాడు మంచి బియ్యంతో అన్నం తినాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామం లో ప్రజలకు సన్న బియ్యం కార్యక్రమాన్ని పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడు తూ మంచి బియ్యం తినాలని ఒక బృహత్ ప్రణాళికతో ఈ పథకాన్ని తీసుకొచ్చా రన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, చుక్క స్వామి మాజీ సర్పంచ్, రావి సురేష్ రెడ్డి, నాయకులు కరుణాకర్, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : అడ్డగూడూర్ మండల పరిధిలోని రాపాక(డి) గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. దళారులను నమ్మి, అమ్మి మోస పోవద్దన్నారు. కొనుగోలు కేంద్రంలోనే విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. వరి ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు, సన్న వరి ధాన్యం పండించిన రైతులకు అదనంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామన్నారు. అందుచేత ప్రతి ఒక రైతు ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, చిప్పలపల్లి పరుశరాములు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అల్లే కల్పన, ఏపిఎం వెంకటేశ్వర్లు, సిసి యాదయ్య, విఓఏ అఫీదా, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి పునర్నిర్మాణంకు విరాళం అందజేసిన బిబి వై యూత్



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అరూరు గ్రామంలో బిబివై యూత్ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ గుడి, బొడ్రాయ పునర్నిర్మాణంకి 10000, రూపాయలు విరాళం బొడ్రాయి కట్ట మైసమ్మ డెవలప్మెంట్ చైర్మన్, సీఎన్ రెడ్డికి ఆదివారం అందజేశారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం యూత్ తరపు న సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం సీఎన్‌రెడ్డి విరాళం అందజేసిన యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యకమిటీ సభ్యులు బండారు నరసింహారెడ్డి చిలకమర్రి కనకాచారి కల్లెం బాలశంకర్ బండి రవికుమార్ పోలేపాక చంద్రయ్య పోలేపాక చెమ్మయ్య ఓరుగంటి రామచంద్రం ఉడుత రామకోటి ఆవుల భిక్షం ఆవుల స్వామి ఆలకుంట్ల దయాకర్ పిట్టల సుధాకర్ సింగర్ పోయిన కృష్ణ బోగారం దాసు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్ మేరీ స్కూల్లో వరల్డ్ వీవర్స్ ఇంగ్లీష్ టాలెంట్ షో

## విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు

## ప్రిన్సిపాల్ జహంగీర్





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలోని సెంట్ మేరీ స్కూల్ విద్యార్థులచే నిర్వహించనటువంటి వరల్డ్ వీవర్స్ ఇంగ్లీష్ టాలెంట్ షో కార్యక్రమం విజయవంతం అయంది. ప్రోగ్రామ్‌లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరచారు. విద్యార్థులు ఇంగ్లీష్‌లో చేసిన ప్రోగ్రామ్ అందరిని మంత్ర ముగ్ధుల్ని చేసింది. ఇంగ్లీష్‌లో విద్యార్థులు చాలా చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడం జరిగింది. ఇ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండీ. జహంగీర్, బిల్డింగ్ ఓనర్ శేఖర్, మల్లెల సుధా కర్, బొడ్డు రవి, సత్యనారాయణ, జావీద్, సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు పోలీస్ జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయం

## ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి





హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం అభినందనీయమని సాగర నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు నియామక పత్రాలు మంజూరు చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక రిక్రూట్మెంట్ల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తుందని వీటితోపాటు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ ప్రత్యేక చొరవతో వివిధ కంపెనీలను జిల్లాకు రప్పించి అర్హులైన యువకులకు ఉపాధి కల్పించడం వారిని చైతన్యపరిచి జిల్లాకు పంపించడంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ పోలీస్ విశేషంగా కృషి చేయడం కూడా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజు, సిఐ జనార్ధన్ గౌడ్, ఎస్ఐ సతీష్ రెడ్డి, ప్రసాద్, ఏఎస్ఐ బౌసింగ్, ఐడి పార్టీ శ్రావణ్, శేఖర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని గ్రామ గ్రామాన సీతారాముల కళ్యాణ ఉత్సవం జరుపుకున్న గ్రామస్తులు ఇందులో భాగంగా అన్ని గ్రామాలలో సైదాపూర్ గ్రామంలో, మైలార్ గూడెం, మాసాయిపేట, వంగపల్లి, యాదగిరిగుట్ట శ్రీరామ నవమిని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి కృప వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. ఆలేరు నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలందరూ ఈ ప్రజా ప్రభుత్వంలో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న సైదాపురం మాజీ ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి సురేఖ, రేఖ ఉపేందర్ గౌడ్, అచ్చిన సిద్ధులు బాలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు గంధ మల్ల కిష్టయ్య, మైలార్‌గూడెం మాజీ సర్పంచ్ శ్రీశైలం రజిత, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి అశోక్, అచ్చయ్య మంగ, భాస్కర్ రెడ్డి సుమలత, కాదూరి గణేష్, బిక్షపతి, నరసింహులు, గుండ్లపల్లి మధు, మాసాయిపేట శ్రీరామనవమి ఉత్సవాలలో జల దాత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కళ్లెం విజయ జాంగిర్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు నసరుద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రకాష్, గజం లక్ష్మీ నరసయ్య, గొట్టిపర్తి బాలరాజ్ గౌడ్, కళ్లెం బాబురావు, వంగపల్లి మాజీ సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

**మునుగోడు :** సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా





పండాలనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. అదివారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా మండలంలోని చీకటిమామిడి గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం ఆలయంలో గోశాలను ప్రారంభించి, ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కొంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ రామాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిర్ విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జాల వెంకటేశ్వర్లు, పాలకురి యాదయ్య, గండు లక్ష్మయ్య, తాటికొండ సైదులు, జీడిమడ్ల శంకర్, జీడిమడ్ల యాదయ్య, యువజన కాంగ్రెస్ జాల మణి, అనంత లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మండలంలోని చీకటి మామిడి గ్రామంలో శ్రీరామనవమి పండుగ



వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీరాములవారి కళ్యాణాన్ని తిలకించారు. ప్రతి ఏటా ఆనవాయితీ ప్రకారం నిర్వహించే శ్రీరాముల వారి వేడుకలకు భక్తులు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం స్వామీ అమ్మవార్లకు దంపతులు తలంబ్రాలు సమర్పించినారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గండు లక్ష్మయ్య, మేకల ఇంద్రా రెడ్డి, జీడిమడ్ల రాములు, జీడిమడ్ల కృష్ణయ్య, సింగం సైదులు, పుల్కరం ఆంజనేయులు, మారగోని అంజయ్య, తాటికొండ సైదులు, అనంత లింగస్వామి, మేకల శ్రీనివాస్ రెడ్డి, పాలకూరి యాదయ్య, పాలకూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మున్సిపల్ కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం



శ్రీరామనవమిని పురస్కరించుకొని స్థానిక ఆర్యవైశ్య భవనంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురోహితులు పారునంది హరిబాబు శర్మ శాస్త్రోత్తకంగా, వేదమంత్రాల నడుమ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి ముందుగా రామ, సీత, లక్ష్మణ, ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను స్థానిక సాయిబాబా ఆలయం వద్ద నుంచి భజనలతో ప్రదర్శనగా ఆర్యవైశ్య భవనమునకు తీసుకవచ్చారు. పట్టణ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య, ధనమ్మ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సోమ వెంకటేశ్వర్లు, మొగుళ్ళపల్లి సోమయ్య, సోమలింగయ్య, బుస్స రవి, గౌరు శ్రీనివాస్, ఇమ్మడి రమేష్, గుండ బాలాజీ, గందె కృష్ణమూర్తి, ఇమ్మడి లక్ష్మయ్య దంపతులు స్వామివారి కళ్యాణంలో కూర్చున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బుక్క విశ్వనాథం, బుస్స శ్రీనివాస్, గౌరు చంద్రశేఖర్, బుక్క రాజయ్య, సోమ రాజేశ్వర్,గుజ్జ సత్యనారాయణ, బుక్క రమేష్, బుక్క శ్రీనివాస్, మాశెట్టి లక్ష్మీనారాయణ, బండారు పాండరయ్య, మొగుళ్ళపల్లి చంద్రశేఖర్, అనంతుల అశోక్, రాపాక శంకర్, అనంతుల వెంకటేశ్వర్లు, మురారి శెట్టి వెంకటయ్య, గౌరు ప్రకాష్, తొడుపునూరి భిక్షం, గుజ్జ ఆంజనేయులు, శామిశెట్టి ఉపేందర్, ముక్క సత్యం, వివిధ పార్టీల నాయకులు గుండగోని రామచంద్రు గౌడ్, చాడ మంజుల, కొణతం నాగార్జున రెడ్డి, దొంతినర్సింహారెడ్డి, కాంబోజు మహేందర్, బయ్యని రాజు,ఎడ్ల శ్రీనివాస్, సజ్జనం మనోహర్, సూరోజు భాస్కరాచారి, పట్టణ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించారు. వివిధ ఆలయాలలో సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**మర్రిగూడ :** శ్రీరామ నవమి పురస్కరించుకొని మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని మేటి చందాపురం గ్రామపంచాయతీలో వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కుంభం మదన్ రెడ్డి అన్న ప్రసాదం చేసిన సందర్భంగా మదన్ రెడ్డి పుణ్య దంపతులకు ఘనంగా ఇందుర్తి గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చెరుకు లింగం గౌడ్, నామాపురం మాజీ ఎంపిటిసి ఉరిపక్క సరిత నగేష్, సురేందర్ రెడ్డి, ఎరుపుల యాదయ్య, గ్రామ శాఖ అశోక్ నాగ బండి నరసింహ, మురళి, ఏరుకొండ అబ్బయ్య, యాదగిరి, గణేష్, బిక్షం, గిరి యాదగిరి, దొడ్డి శీను, హుస్సేన్ నరసింహ తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



**తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి



దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం కళ్యాణమూర్తులకు అభిషేకాలు నిర్వహించి అనంతరం ఎదురుకోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించుకొని మొక్కలు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ, ప్రేమ్ కిషోర్ పాండే, రఘురాములు, దేవాలయ చైర్మన్ కందుకూరి చలమయ్య, బోరెడ్డి రామిరెడ్డి, పడాల చంద్రం, కళాసికం అమరేందర్, పడాల శ్రీనివాస్ అడ్వకేట్, బిజెపి పడాల శ్రీనివాస్, పెండెం బాల్ నర్సయ్య, పడాల శ్రీకాంత్, పెండెం రవి, పెండెం శ్రీనివాస్, డాక్టర్ చెన్నకిష్టయ్య, దుగ్యాల రవి కుమార్, కళాసికం జగదీష్, ఇమ్మడి సంతోష్, ఆకుల సిద్దులు, ఆదిమూలం సురేష్ ,సందీప్ చారి, ఆకుల సాయిరాం, మడిగే వెంకటస్వామి, పసుల నరసింహులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రాజపేట :** శ్రీరామనవమి వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో




ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలు, పూలతో అందంగా అలంకరించారు. రామాలయాల్లో సీతారాముల కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించాగా, భక్తులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి :** మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో శ్రీరామన వమి వేడుకలను



ఆదివారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జూలూరి వెంకటేశ్వర్లు అమ్మవారికి పుస్తెలతాడును సమర్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి పాకాల పరమేష్, అంజిరెడ్డి, వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో శ్రీరామనవమి



వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపానికి తీసుకరాగా అర్చకులు ముడుంబై మనోహర చార్యులు శ్రీ సీతారాములు కళ్యాణ మహోత్స వాన్ని వేదమంత్రాలతో జరి పించారు. భక్తులు సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి అనుబంధ శివాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామ నవమి ఉత్సవంలో భాగముగా ఆదివారం శివాలయం నందు కల్యాణ మహోత్సవంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలయ ఈవో భాస్కర్ రావు ఆలయఅనువంశిక ధర్మకర్త చైర్మన్ నరసింహ మూర్తి, ఆలయ అధికారులు పాల్గొన్నారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కల్యాణం జరిగింది. కల్యాణ తంతును వీక్షించడానికి భక్తులు పాల్గొని వారి కళ్యాణం వీక్షించారు. కల్యాణ మండపంలో అధిష్టింపజేసి సీతారాములను సర్వాంగ సుందరంగా అలంకరించారు. పెళ్లికొడుకు, పెళ్లికూతురు వేషధారణలో, వజ్రవైఢూ ర్యాలతో సీతారాములు దగదగ మెరిసిపోయారు. సీతారాముల కల్యాణ తంతు దాదాపు గంటకు పైగా కొనసాగింది. కల్యాణ ఘడియ సమీపించగానే సీతమ్మవారి మెడలో శ్రీరాముడు మాంగళ్యధారణ గావించారు. లోకకల్యాణం కోసం శ్రీరాముడు సీతమ్మను పెళ్లాడి ఆదర్శ దంపతులుగా వర్ధిల్లారని వేదపండితులు ప్రవచించారు. కల్యాణ తంతు అనంతరం భక్తలకు ప్రసాద వితరణ, తలంబ్రాలు పంపిణీ చేశారు.

### ఉభయ రాష్ట్రాల

# ఉత్తమ మోటివేటర్ సుదర్శన్‌కు సన్మానం

**- కూర వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు -కొడారి వెంకటేష్, జవహర్ బాల్ మంచ్ చైర్మన్**



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉత్తమ మోటివేషనల్ ట్రేనర్‌గా అవార్డు పొందిన భువనగిరికి చెందిన ఎల్ఐసి చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కర్నాల సుదర్శన్‌ను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం సింగన్న గూడెంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ మాట్లాడుతూ భువనగిరి ప్రాంతానికి గొప్ప గుర్తింపు తెచ్చిన సుదర్శన్ సేవలను కాంగ్రెస్ పార్టీ వినియోగించుకుంటుందన్నారు. విద్యార్థులకు, యువతకు నైతిక విలువలపై, జీవిత ఆశయాలపై, జీవితంలో సమస్యలను ఎదుర్కొనే ధైర్యం కలిగించుటకు కర్నాల సుదర్శన్ కృషి చేయాలని ఆయన కోరారు. జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 రోజుల పాటు ఆన్ లైన్, రెండు రోజుల పాటు ఆఫ్ లైన్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కర్నాల సుదర్శన్ ఉభయ రాష్ట్రాల ఉత్తమ మోటివేషనల్ ట్రేనర్‌గా అవార్డు పొందడం గొప్ప విషయం అని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలల/కళాశాలల విద్యార్థులకు "టైం మేనేజ్మెంట్, గోల్ సెట్టింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్" లాంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు కర్నాల సుదర్శన్ అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. సదస్సుల ఏర్పాటుకు మా వంతు సహాయ సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రాసాల సాయికుమార్ యాదవ్, రమేష్, సంపత్, నరేష్, వెంకటేష్, ముకేష్, శ్రీకాంత్, నవీన్, సంతోష్ పాల్గొన్నారు.

# జనరల్ సెక్రటరీగా బొల్లెపల్లి కుమార్

భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జనరల్ సెక్రటరీగా భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామ వాస్తవ్యుడు, మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లేపల్లి కుమార్ గెలుపొందిన సందర్భంగా గ్రామంలో వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్కంఠంగా జరిగిన ఈ ఎన్నికల్లో కుమార్ అఖండ విజయం సాధించారని వారన్నారు. అలాగే రానున్న రోజుల్లో కూడా పేదవారందరికీ కుమార్ చాలా ఉపయోగపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, అనాజిపురం మాజీ సర్పంచ్ అందే సత్యనారాయణ, ఏదునూరి ప్రేమలత మల్లేశం, మాజీ ఎంపిటిసి గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ మైలారం వెంకటేశం, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల మురళి, బొల్లేపల్లి అశోక్, పాల సంఘం చైర్మన్ కొక్కల లక్ష్మమ్మ, మామిడాల శ్రీనివాస్, పిట్టల వెంకటేశం, గంగనబోయిన పాండు, కడారి కృష్ణ, నీలం రాములు, గంగనబోయిన బాల నరసింహ, మొగిలిపాక సుధాకర్, ఆకుల బిక్షపతి, బొల్లెపల్లి మాణిక్యం, మొహమ్మద్ రఫిక్, బొల్లెపల్లి వెంకటస్వామి, జూపల్లి సత్తయ్య, గంగనబోయిన బాలకృష్ణ, షాబుద్దీన్, ఎదునూరి రామచందర్, నానాపురం నాగయ్య, కడారి పోషాలు పాల్గొన్నారు.



# పట్టుదలతో సాధన చేయడంతోనే విజయం సొంతమవుతుంది





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః విద్యార్థులు పట్టుదలతో సాధన చేయడం ద్వారా విజయవం సొంతమవుతుందని చౌటుప్పల్, ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, మండల విద్యాధికారి గురువరావు, పాఠశాల కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డిలు అన్నారు. శనివారం పట్టణంలోని మల్లిఖార్జున పాఠశాల యజమాన్యం ఆధ్వర్యంలో పాఠశాల 35వ వార్షికోత్సవాన్ని ఎస్ఎంరెడ్డి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్షికోత్సవంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే క్రమశిక్షణ అలవర్చుకుని చదువులో రాణించడం వలన భవిష్యత్తు బాగుంటుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తోట లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### వివిఎన్ఆర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో

# మెగా రక్తదాన శిబిరం



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో వివిఎన్ఆర్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పురుషోత్తంగౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం వలన ప్రాణాలను కాపాడవచ్చున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుండు రమేష్, అమరగాని మణిదీప్, పొలంపల్లి వేణు, యశ్వంత్, ప్రవీణ్, అనిల్, శ్రీనివాస్, విజయ్, మహేష్,రమేష్ పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అరూరు గ్రామంలో చలి వేంద్రం ప్రారంభించిన మాజీ తాజా జెడ్పీటిసి వాటికి పద్మ అనంత రెడ్డి గొర్ల కాపరుల అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసె చలివేంద్రం ఆదివారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుల వాకిటి అనంత రెడ్డి, గ్రామ శాఖా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ శాఖా ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి, గుట్ట డైరెక్టర్ కరుణాకర్, పాల సంఘం డైరెక్టర్ రెబ్బస్ సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు తుమ్మల శీనువాస్ చంద్రయ్య, చెమ్మయ్య, అంజయ్య చారి, పెంటయ్య, షరీఫ్, ఆకుల మచ్చగిరి, మని, సంపత్, వెంకటేష్, అర్జున్, ఉపేందర్ చారి, రెబ్బస్ నరసింహ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

